క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌కు సొసైటీ చైర్మన్ రాజీనామా


తుమ్మలకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న యలగొండస్వామి

ముదిగొండ: బీఆర్‌ఎస్‌కు రాజీనామ చేసినట్లు ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి ఆదివారం తెలిపారు. బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసిన అనంతరం ఆయన హైద్రాబాద్‌లో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.

జీపీ భవన నిర్మాణానికి స్థల వితరణ

కారేపల్లి: మండల పరిధిలోని గాదెపాడులో పంచాయతీ భవన నిర్మాణానికి దాచేపల్లి గోపాల్‌రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు దాచేపల్లి కృష్ణారెడ్డి, దాచేపల్లి మోహన్‌రెడ్డిలు ఐదు కుంటల స్థలాన్ని ఆదివారం వితరణగా అందజేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, సర్పంచ్ కేలోతు స్వప్న, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు నన్నెబోయిన వెంకటేశ్వర్లు, మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షుడు పంతులు తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమానికి ఫ్రిడ్జ్..

మధిర: పట్టణంలోని ఆర్కే ఫౌండేషన్ అనాథాశ్రమానికి పుల్లఖండం శ్రీరామ్ ఆదివారం ఫ్రిడ్జ్ వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్‌ను సన్మానించారు. ఫౌండేషన్ నిర్వాహకుడు దోర్నాల రామకృష్ణ, ఇరుకుళ్ల లక్ష్మీనరసింహారావు, పుల్లఖండం సత్యనారాయణమూర్తి, పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, కోనా ఈశ్వర్, చిన్నం శ్రీనివాసరావు, గోపాల్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

తల్లాడ: మండలపరిధిలోని కుర్నవల్లి గ్రామంలోని అయ్యప్ప దేవాలయానికి ఆదివారం రూ.80 వేలు విరాళంగా అందజేశారు. దేవాలయ అభివృద్ధికి అయిలూరి పెద్ద పుల్లారెడ్డి, సీతమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి మనవడు పుల్లారెడ్డి, దివ్యలు రూ.40 వేలు, శీలం అనిమిరెడి, అనసూయమ్మ మనవడు శీలం కృష్ణారెడ్డి, ప్రసన్నలు రూ.40 వేలు విరాళాన్ని దేవాలయ కమిటీకీ అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్నెం కోటారెడ్డి, అయిలూరి వెంకటకోటారెడ్డి, కర్నాటి రామిరెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

ఎర్రుపాలెం: మండలంలోని తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన కూరపాటి సునీల్‌మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ అధ్యక్షుడిగా నియామకం కావడంతో ఆయనను ఆదివారం సర్పంచ్ కూరపాటి సుందరమ్మ, ఎంపీటీసీ కూరపాటి యశోద సన్మానించారు. నాయకులు గట్టిగుండె కిశోర్, వరుణ్, రామారావు, కళ్యాణ్, రామ్, రాంబాబు, బాలరాజు, కూరపాటి సతీష్, దేవదానం, విద్యాసాగర్, పద్మారావు, బాబురావు, బెంజిమెన్ ఉన్నారు.

డీడీలు కట్టినా గొర్రెలు ఇవ్వని ప్రభుత్వం

తల్లాడ: డీడీలు కట్టి 15 నెలలవుతున్నా ఇంతవరకు గొర్రెల మేకల పెంపకం దారులకు ప్రభుత్వం గొర్రెల యూనిట్లు పంపిణీ చేయలేదనీ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మామిళ్ల వెంకటేశ్వర్లు అన్నారు. మండలకేంద్రంలో ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గొర్రెల యూనిట్ల పంపిణీ పథకానికి నగదు బదిలీనీ ప్రవేశపెట్టాలని కోరుతూ ఈ నెల 22న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించే ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భట్టు నరసింహారావు, మండలాధ్యక్షులు దేగల సురేష్, కార్యదర్శి పంపాద్రియాదవ్, సైదులు, చిర్రా లింగయ్య, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, మింగిరాజు, వలరాజు, రామక్రిష్ణ, భాస్కర్‌రావు, శ్రీను, రవి, శివ తదితరులు పాల్గొన్నారు.

పెనుబల్లి : పెనుబల్లి మండలంలో డీడీలు కట్టినటువంటి యాదవులు, కురమలకు వెంటనే గొర్రెలను పంపిణీ చేయాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు డిమాండ్ చేశారు. ఆదివారం జరిగిన సంఘం సమావేశంలో గాయం తిరుపతిరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే గొర్రెలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

ఫొటోగ్రాఫర్ల ఆత్మీయ సమ్మేళనం

కొణిజర్ల: మండల కేంద్రంలో ఆదివారం ఫొటో, వీడియోగ్రాఫర్ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వేమూలూరి నాగరాజు, సభ్యులు ఎస్‌కె.ఉస్మాన్, మారగాని వెంకట్‌గౌడ్, చిరంజీవియాదవ్, భూక్యా బాలాజీ, ఇజ్జగాని రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ వీరులకు నివాళి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉద్యమ వీరులకు ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రాంతం భారత్‌లో విలీనమైన సందర్భంగా వివిధ పార్టీల ఆధ్వర్యంలో విమోచన, విలీన, జాతీయ సమైక్యత , విద్రోహ దినోత్సవాల పేరిట నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అమరుల విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి త్యాగాలను స్మరించుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్


సత్తుపల్లి: జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, తదితరులు


మధిర: బీజేపీ కార్యాలయంలో..


సత్తుపల్లిరూరల్: 15వ ప్రత్యేక బెటాలియన్‌లో..


నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు


తల్లాడలో..


కారేపల్లిలో..


కొణిజర్లలో..


ముదిగొండలో..


ఎర్రుపాలెం: సమరయోధుల విగ్రహాలకు నివాళి..


వేంసూరులో..

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి


మధిర రూరల్: ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు


సత్తుపల్లిటౌన్: కళ్లకు గంతలతో నిరసన..

మధిర రూరల్: అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరుతూ సీఐటీయూ, ఏఐటీయూసీ రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు మధిర తహసీల్ ఎదుట ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఐసీడీఎస్ మధిర ప్రాజెక్టు నాయకురాలు చావా పద్మ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం నరసింహారావు, వడ్రాణపు మధు అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.

సత్తుపల్లిటౌన్: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సత్తుపల్లిలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన ప్రదర్శన చేశారు. ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు జాజిరి శ్రీను, కొలికపోగు సర్వేశ్వరరావు, నిమ్మటూరి రామకృష్ణ, దండు ఆదినారాయణ, చంద్రశేఖర్, నాగేంద్ర, రామేశ్వరి, లక్ష్మి, కృష్ణకుమారి, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

కల్లూరు: సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మె 7 వ రోజుకు చేరుకుంది. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ సతీష్, మండల కార్యదర్శి విజయ్‌కుమార్‌లు మద్దతు తెలిపారు. నాయకులు చలమల విఠల్, తన్నీరు కృష్ణార్జునరావు, నాగమణి, ప్రేమాభాయి, శ్రీదేవి, ప్రభావతి, వాణిశ్రీ, జ్యోతి పాల్గొన్నారు.

గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి

చింతకాని: గణేష్ మండపాలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని వైరా సీఐ సాగర్ అన్నారు. చింతకాని పోలీస్‌స్టేషన్ ఆవరణలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో ఆదివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కమిటీ సభ్యులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని అనుమతి పొందాలని, రిజిస్ట్రేషన్ చేయని కమిటీ సభ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. రహదారులు, ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని, డీజేలకు ఎలాంటి అనుమతి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేందర్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండ: వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటు చేసుకొనే గణేష్ మండలపాల వద్ద డీజేలను నిషేధించినట్లు ఎస్సై గజ్జెల నరేష్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ.. కమిటీల నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

కారేపల్లి: నవరాత్రులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు ఉంటాయని సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి హెచ్చరించారు. స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఎస్సై పుష్పాల రామారావు, ఏఎస్ఐ నాగరాజకుమారి, హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు, కానిస్టేబుల్ పాల్గొన్నారు.

ఏన్కూరు: మండలంలో వినాయక చవితి వేడుకలు ప్రశాతంగా నిర్వహించుకోవాలని ఎస్ఐ బాదావత్ రవి అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఉత్సవ కమిటీ సభ్యులకు సమావేశం నిర్వహించారు.

తల్లాడ: స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సురేష్ గణేస్ ఉత్సవ కమిటీల సభ్యులకు అవగాహన సమావేశం నిర్వహించారు.

విశ్వకర్మ జయంతి వేడుకలు

విశ్వకర్మ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవాన్, వీరబ్రహ్మేంద్రస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. తమ సమస్యలు ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని విశ్వకర్మ సంఘం బాధ్యులు కోరారు.

– సాక్షి నెట్‌వర్క్


వైరా: వీరబ్రహ్మేంద్రస్వామికి పూజలు


సత్తుపల్లిటౌన్: పూజలు చేస్తున్న విశ్వకర్మలు..


బోనకల్‌లో..

సైబర్ నేరాలపై అవగాహన

వైరా: ప్రతీ ఒక్కరు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మేడా సూచించారు. ఆదివారం వైరా పోలీస్ స్టేషన్‌లో సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తులు ఫోన్లు చేసి ఓటీపీలు కోరినా, లోన్‌యాప్‌లపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించి ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రులు నిర్వహించుకోవాలని సూచించారు. కానిస్టేబుళ్లు భూక్యా బాల్యానాయక్, కుక్కల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

వైరా: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ వైద్యులు చీకటి భారవి సూచించారు. వైరాలోని బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వైద్య శిబిరంలో రోగులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేశారు. బొంతు రాంబాబు, వైద్యులు జట్ల రంగారావు, పిల్లలమర్రి సుబ్బారావు, సీపీఎం బాధ్యులు బొంతు సమత, తోట నాగేశ్వరరావు, గుడిమెట్ల మోహన్‌రావు, రజిత, మాదినేని రజినీ, మల్లెంపాటి ప్రసాద్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ: హైదరాబాద్ యశోద హాస్పిటల్, తల్లాడ లూర్ధుమాతా ఆస్పత్రి సహకారంతో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 300 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట్‌నారాయణరెడ్డి, జోన్ చైర్మన్ నగేష్, నరసింహరావు, ఆంజనేయులు, కృష్ణ, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విద్రోహ దినమే..

సత్తుపల్లిటౌన్: ముమ్మాటికీ సెప్టెంబర్ 17 తెలంగాణ విద్రోహ దినమే అని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎ.వెంకన్న అన్నారు. సత్తుపల్లిలోని నీలం రామచంద్రయ్య భవనంలో ఆదివారం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.రవి, గంటా శ్రీనివాసరావు, డివిజన్ నాయకులు అమర్లపూడి శరత్, రుద్రాక్షపల్లి సర్పంచ్ దుంపా రాఘవులు, వెంకటమ్మ, విరమ్మ, కుమారి, బుల్లెమ్మ, లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం

ఎర్రుపాలెం: మండలంలోని కండ్రిక గ్రామంలోని శ్రీసంత్ సేవాలాల్, మేరమ్మ ఆలయ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ భూక్య నాగమణి ఆధ్వర్యంలో బంజారాలు సేవాలాల్ మహారాజ్‌కు బంజారా సంప్రదా యంలో పూజలు నిర్వహించారు. భుక్యా రాము, వేంజర్ల సాయికుమార్, ఇస్లావత్ జాంమ్లా నాయక్, కార్బారి భూక్యా కొండా నాయక్, వస్రం నాయక్, బాణవత్ రాంబాబు, కృషా, రాము, గోపి, సురేష్, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి


మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజు

ముదిగొండ: పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేయాలని జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. మండలంలోని పెద్దమండవ, యడవల్లిలో ఆదివారం ఆయన పర్యటించి పెద్దమండవలో రూ 10లక్షల వ్యయంతో నిర్మాణం చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. గ్రామంలో జరిగిన బీఆర్‌ఎస్ మండలస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం యడవల్లిలో బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, ఎంపీపీ సామినేని హరిప్రసాద్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ పోట్ల ప్రసాద్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్ష, కార్యదర్శులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, గడ్డం వెంకట్‌గౌడ్, మేడేపల్లి సొసైటీ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, నాయకులు బత్తుల వీరారెడ్డి, మీగడ శ్రీనివాస్ యాదవ్, బంకా మల్లయ్య, పచ్చా సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ


వైరా: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాములు నాయక్


సత్తుపల్లిటౌన్: మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేస్తున్న ఏసీపీ రామానుజం


కల్లూరులో..

వైరా: పర్యావరణాన్ని కాపాడటానికి ప్రతీ ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని, మట్టి గణపతి విగ్రహాలు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడతాయని ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ సూచించారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని పల్లిపాడు గ్రామంలో ఆదివారం నిర్వహించిన వినాయక చవితి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏఎంసీ చైర్మన్ బీడీకే రత్నం, తడికమళ్ల నాగేశ్వరరావు, చల్లగుండ్ల నాగేశ్వరరావు, తాటిపల్లి సుధీర్, ఇమ్మడి రామారావు, షేక్ లాల్ మహ్మద్, మద్దెల రవి పాల్గొన్నారు.

సత్తుపల్లిటౌన్: వాసవీక్లబ్, ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో స్థానిక రామాలయంలోని వాసవీగణపతి ప్రాంగణంలో ఏసీపీ రామానుజం ఉచితంగా మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. అదే విధంగా స్థానిక మధూరి మెడికల్స్ మానుకోట మధు ఆధ్వర్యంలో ఉచిత గణపతి ప్రతిమలను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ పంపిణీ చేశారు. గుండు ఉమామహేశ్వరరావు, కొత్తూరు ఉమామహేశ్వరరావు, గంగిశెట్టి జగదీష్‌కుమార్, పోలిశెట్టి శివకుమార్, వందనపు సత్యనారాయణ, వనమా వాసు, అంకమరాజు పాల్గొన్నారు.

కల్లూరు: వినాయక చవితిని పురస్కరించుకుని కల్లూరు కాకతీయ షుగర్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను ఫ్యాక్టరీ సివిల్ ఇంజనీర్ కొడాలి రఘునాథబాబు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. రైతు సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, శ్రీ సంతాన వేణు గోపాలస్వామి దేవాలయం కమిటి చైర్మెన్ గుర్రం శ్రీనివాసరావు, దార్ల నరసింహారావు, ఊడల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మేరీ మిట్టీ-మేరీ దేశ్


చింతకాని: మట్టిని సేకరిస్తున్న నాయకులు

చింతకాని: మండల పరిధిలోని సీతంపేట గ్రామంలో బీజేపీ మండల నాయకులు మేరీ మిట్టీ- మేరీ దేశ్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. బీజేపీ మండలాధ్యక్షుడు ఆలస్యం వీరప్రసాద్ , మండల ఉపాధ్యక్షుడు తోటకూరి పానకాలరావు, నాయకులు నాగాచారి, కోయిన్ని నర్సింహారావు, చింతల తాతారావు, పాతూరి ముకుందరావు, గోద మంగయ్య, గోపి, నారపోగు పరశురాం, సుభాష్, నన్నక మధు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రహ్మణపల్లికి చెందిన విద్యార్థి వేదాంత్ ఇటీవల మెడిసిన్ సీటు సాధించిన సందర్భంగా 6వ వార్డుకు చెందిన వేమూరి సత్యనారాయణ, స్వరూపరాణి దంపతులు వారి కుమారులు సుధీర్ సహకారంతో ఆదివారం రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కొంగర సుధాకర్, గుడిమెట్ల రజిత, మోహన్‌రావు, వెంకట రోహన్, వెంకటేశ్వరు పాల్గొన్నారు.

ల్యాప్‌టాప్ వితరణ

మండలంలోని తాటిపూడి గ్రామానికి చెందిన పిడియాల ప్రియాంకకు విద్యా ట్రస్టు ద్వారా డాక్టర్ కాపా మురళీకృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పాపకంటి సునీత, సురేష్ దంపతుల సహకారంతో ల్యాప్‌టాప్‌ను లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వితరణగా అందజేశారు. పెనుగొండ ఉపేంద్రరరావు, వుంద్రూ శ్యాంబాబు, లగడపాటి ప్రభాకర్‌రావు, సురేష్, చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతోజు నాగేశ్వరరావు, డాక్టర్ కోటయ్య, రాయపూడి వెంకటేష్, సుధాకర్, నారాయణ, సైదులు పాల్గొన్నారు.

మోదీ జన్మదిన వేడుకలు


ఏన్కూరు: కేక్ కట్ చేస్తున్న నాయకులు

కల్లూరు: ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ మండలాధ్యక్షుడు గుమ్మా రామకృష్ణ కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గుండపనేని అనీల్, చెన్ను వెంకటేశ్వరరావు, తుమ్మలపూడి పెద్ద పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

ఏన్కూరు: మండల కేంద్రంలో ప్రధానిమంత్రి మోదీ జన్మదినం సందర్భంగా బీజేపీ నాయకులు బీపీ నాయక్ కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కొవ్వూరి నాగేశ్వరరావు, నల్లమోతుల రమేష్, రెంటపల్లి నారాయణ, బొల్లి వెంకటేశ్వర్లు, మొరబోయిన కృష్ణ, వజినేపల్లి దర్గయ్య, తుపాకుల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

'విజయభేరి'కి తరలిన నాయకులు


వైరా: వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు


సత్తుపల్లి: సభకు తరలివెళ్తున్న నాయకులు

వైరా: హైద్రాబాద్ సరిహద్దులోని తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే విజయభేరి సభకు ఆదివారం కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు ధరావత్ రామ్మూర్తి నాయక్ ఆధ్వర్యంలో 200 కార్లతో ర్యాలీ నిర్వహిస్తూ భారీగా తరలివెళ్లారు. అంతకు ముందు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభకు తరలి వెళ్లిన వారిలో కట్ల రంగారావు, కట్ల సంతోష్, రామారావు, నున్న కృష్ణయ్య, ఓప్పర్ల ఆనందరావు తదితరులున్నారు.

సత్తుపల్లి: సత్తుపల్లి నియోజకవర్గం నుంచి హైద్రాబాద్‌లోని తక్కుగూడ కాంగ్రెస్ విజయభేరి సభకు నియోజకవర్గం నుంచి భారీగా తరలివెళ్లారు. టీపీసీసీ ప్రచార కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండూరు సుధాకర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, రాగమయి ఆధ్వర్యంలో వేర్వేరుగా తరలి వెళ్లారు. కీసర శ్రీనివాసరెడ్డి, కాటేపల్లి కిరణ్, ఎం. జనార్దన్, గూడూరు మాధవరెడ్డి, యాసా వెంకటేశ్వరరావు, సత్యనారాయణరెడ్డి, ఉడతనేని అప్పారావు, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి రమేష్, యర్రి నరసింహారావు, యాకూబ్ పాషా వెళ్లినవారిలో ఉన్నారు.

ఎర్రుపాలెం: మండలం నుంచి పార్టీ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సభకు తరలివెళ్లారు. డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, పీసీసీ మెంబర్ శీలం ప్రతాపరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ముదిగొండ: మండలం నుంచి వెళ్లిన వారిలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కొమ్మినేని రమేష్‌బాబు, మాజీ జెడ్పీటీసీ మందరపు నాగేశ్వరరావు, పసుపులేటి దేవేంద్ర పాల్గొన్నారు.

చింతకాని: మండలం నుంచి తరలిన వారిలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, నాయకులు కన్నెబోయిన గోపీ, గోవిందరావు, కూరపాటి కిషోర్, మడుపల్లి భాస్కర్, బండెల నాగార్జున్, కంచం కోటేశ్వరరావు, ఆలస్యం బస్వయ్య, తదితరులు పాల్గొన్నారు.